# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను



దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) ఆదివారం 25 ఆగస్టు 2024 పేజీలు : 12

Digital Edition


## మహిళలకు క్షమాపణలు చెప్పాను:

### మాజీ మంత్రి కేటీఆర్



ప్రజా గొంతుక డెస్క్

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సిందిగా తెలంగాణ మహిళా కమిషన్ నోటీసు లు జారీ చేసిన విషయం తెలిసిందే. మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరైన కేటీఆర్.. కమిషన్ ఎదుట జరిగిన పరిణామా లను మీడియాకు వివరిం చారు. తాను వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరై.. యధాలాపంగా చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే అందుకు తాను విచారం వ్యక్తం చేస్తున్నాను అని అంగీకరిం చినట్టు తెలిపారు. ఇప్పటికే ఆ విషయంపై మహిళలకు క్షమాపణ చెప్పినట్లు గుర్తుచేశారు. అయితే, చట్టాన్ని గౌరవించి మహిళా కమిషన్ ఎదుట హాజరవడానికి తాను వస్తే... కాంగ్రెస్ మహిళా నేతలు జనాన్ని వెంటేసు కుని వచ్చి తన వెంట వచ్చి న మహిళా ప్రజాప్రతినిధుల పై దాడి చేయడం బాధాక రం అన్నారు. తాను మహిళా కమిషన్ ఎదుట విచారణలో ఉండగా.. భవనం బయట ఉన్న బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ మహిళా నేతలు దాడి చేశారని ఆరోపించారు. నెయిల్ కట్టర్స్‌తో దాడికి పాల్పడినట్లుగా బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు తన వద్ద వాపోయారని అన్నారు. పోలీసుల అండ దండలు చూసుకుని కాంగ్రె స్ నేతలు ఈ దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

## వనమహోత్సవం వేడుకలు ఘనంగా చేద్దాం

ప్రజా గొంతుక డెస్క్



రాష్ట్రంలో నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.రాష్ట్రంలో నగరాలు, పట్టణ ప్రాంతాల్లో నగర వనాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. 11 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా నగర వనాల అభివృద్ధి కోసం తొలి విడతగా కేంద్రం రూ.15.4 కోట్లను మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో కర్నూలు, కడప, నెల్లిమర్ల, చిత్తూరులో రెండు, శ్రీకాళహస్తి, తాడేపల్లిగూడెం, పెనుకొండ, కదిరి, పలాస, విశాఖపట్నంలో నగరవనాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.అటవీ శాఖ అధికారులతో శనివారం పవన్ కల్యాణ్ చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగర వనాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, రాబోయే 100 రోజుల్లో 30 నగర వనాల పనులు పూర్తి కావస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలని, ఇందులో భాగంగా నగర వనాలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. ఈ నెల 30న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఇందులో యువత భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక వేడుకలా చేయాలని, ప్రభుత్వ శాఖలతోపాటు అన్ని విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలు, పరిశ్రమలు, పేపర్ మిల్లులు, అధ్యాత్మిక సంస్థలు.. అన్నింటినీ ఇందులో పాలుపంచుకొనేలా చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## కేటీఆర్ చేసినన్ని

## తప్పులు ఎవరూ చేయలేదు

ప్రజా గొంతుక డెస్క్



పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని భాజపా ఎంపీ రఘునందన్రావు దుయ్యబట్టారు.: ఎన్ కన్వెన్షన్ను కూలగొట్టాలని హైకోర్టు 2014లోనే ఉత్తర్వులిచ్చిందని, కానీ, పదేళ్లు అధికారంలో ఉన్న భారాస కూలగొట్టలేదని అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చెరువులు ఎక్కడెక్కడ కబ్జా చేశారో పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్కు తెలియదా? అని ప్రశ్నించారు. భారాస, కాంగ్రెస్ నేతలు పరస్పరం తిట్టుకుంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు.

## వైసీపీ పార్టీ 5లక్షలు ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక డెస్క్



అచ్యుతాపురం సెజ్లో ఎసెన్షియా ప్రమాదంలో మృతుల కుటుంబాలకు వైసీపీ పార్టీ తరపున 5లక్షలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ప్రకటించారు. గాయపడ్డ వారికి లక్ష రూపాయలు ప్రకటించినట్లు వైసీపీ తరఫున ఆయన పేర్కొన్నారు. విశాఖలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, బాధితులను కలిసి ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారుపార్టీ అధ్యక్షుడు ఆదేశాల మేరకు ఎక్కడ బాధితులు వుంటే అక్కడ స్థానిక నాయకత్వం ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. అనకాపల్లిలో బాధితుల పరామర్శకు వచ్చి జగన్మోహన్ రెడ్డి చేసిన సూచనలపై ప్రభుత్వంలో వున్న వాళ్ళు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధితులకు తక్షణం భరోసా కల్పించడంలో టీడీపీ నాయకత్వం వైఫల్యాన్ని జగన్ చెప్పారని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మీద స్థాయి మరిచిపోయి చేస్తున్న విమర్శలు అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని బొత్స వెల్లడించారు. రాళ్లు విసిరితే కాచుకోవడానికి మేము సిద్ధమని....కానీ బాధ్యతలు మరిచిపోయి వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.వైఎస్సార్సీపీ డిమాండ్ చేసిన తర్వాతే ముఖ్యమంత్రి కేజీహెచ్కు వచ్చారన్నారు. ఇంత ప్రమాదం జరిగితేఎన్విరాన్ మెంట్, లేబర్, ఇండస్ట్రీస్ మినిస్టర్లు ఎటు పోయారు అని అంటూ బొత్స ప్రశ్నించారు. మార్చురీ దగ్గరటెంట్ వేసి.. బాధితులకు మంచినీళ్ళు ఇచ్చే దిక్కు లేదనిమండిపడ్డారు.వైఫల్యాలను ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తున్నారని అన్నారు. పరిహారం చెల్లింపులో ఆలస్యం జరిగితే ధర్నా చేస్తామని జగన్ అన్నారని తెలిపారు. ఫ్యాక్టరీ యాజమాన్యం కనిపించడం లేదని ప్రభుత్వం చెప్పడం ఏంటి?.. ఎక్కడ ఉన్నా పిలకపట్టుకుని లాక్కుని రావలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. పరిహారం విషయంలో సందిగ్ధత కారణంగానే జగన్ ధర్నా చేస్తామన్నారని తెలిపారు.

## సామాన్యుడైనా, వీఐపీ అయినా...

## అందరికి ఒకే రూల్

ప్రజా గొంతుక డెస్క్



హైడ్రా హడలెత్తిస్తోంది. అక్రమ కట్టడాల అంతుచూస్తోంది. సామాన్యుడైనా, వీఐపీ అయినా... అందరికి ఒకే రూల్ అంటూ దూసుకెళ్తొంది. అందులోభాగంగానే... నటుడు నాగార్జునకి చెందిన మాదాపూర్లో ఉన్న ఎన్-కన్వెన్షన్ హాల్ను హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. తమ్మిడికుంట చెరువుపై అక్రమంగా నిర్మించారని పెద్ద ఎత్తున హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో... యాక్షన్ తీసుకున్నారు. కన్వెన్షన్ హాల్ను కూల్చొద్దంటూ నాగార్జున హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నా... జరగాల్సిన నష్టం జరిగిపోయింది.హైదరాబాద్ మాదాపూర్లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. తుమ్మడికుంట చెరువులోని ఎస్టీఎల్, బఫర్ జోన్లలో భూమిని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని స్పష్టం చేశారు. ఈ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని తేల్చి చెప్పారు. ఈ మేరకు రంగనాథ్ శనివారం(ఆగస్ట్ 24) సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. తుమ్మడి చెరువులోని ఎఫ్ఎల్, బఫర్ జోన్లలోని ఆక్రమణలను హైడ్రా, జీహెచ్ఎంసీ, టౌన్ప్లానింగ్, రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చివేసినట్లు తెలిపారు. చెరువు ఎఫ్ఎల్ పరిధిలోని ఎకరం 12 గుంటలు.. బఫర్ జోన్ పరిధిలోని 2 ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్ సెంటర్ను నిర్మించారని ఏవీ రంగనాథ్ వెల్లడించారు. ఎస్టీఎల్, బఫరజోన్కు సంబంధించి ఎన్ కన్వెన్షన్ తప్పుదోవ పట్టించి వాణిజ్య కార్యక్రమాలు సాగించిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.

## అబద్దాలు చెప్పడం జగన్ కు వెన్నతో పెట్టిన విద్య



ప్రజా గొంతుక డెస్క్

అబద్ధాలు చెప్పడం జగన్కు వెన్నతో పెట్టిన విద్య అవాస్తవాలు, అబద్ధాలు చెప్పడం పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి విద్య అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు శనివారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. బాబాయ్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారిపై జగన్ ధర్నా చేయాలన్నారు. "జగన్ మృతుల దగ్గరికి వెళ్లి నవ్వుతాడు, బాధితుల దగ్గరికి వెళ్లి సరదాలు చేస్తాడు" అంటూ మండిపడ్డారు. ఎల్జి పాలిమర్స్ ఘటం జరిగినప్పుడు బాగా తీవ్రంగా గాయపడిన వారికి 20,000, పాక్షికంగా గాయపడిన వారికి 10000 ఇవ్వమని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రకటించారని గుర్తుచేశారు.

## 'ఎన్' కన్వెన్షన్ కూల్చివేత

## ఆనాడు చెప్పిన మాటే...

ప్రజా గొంతుక డెస్క్



రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెరువులను ఆక్రమించి చేసిన అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతుండగా.. నాగ్ పలుకుబడి దృష్ట్యా ఎలాగోలా తన కన్వెన్షన్ సెంటర్ మీదికి అధికారులు రాకుండా చూసుకుంటాడని భావించారు. కానీ ఒత్తిళ్లకు తలొగ్గకుండా హైడ్రా అధికారులు ఈ కట్టడాన్ని కూల్చేశారు. ఐతే ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలే కారణం అనే చర్చలు జరుగుతున్నాయి. ప్రతిపక్షంలో ఉండగా పలు సందర్భాల్లో రేవంత్ 'ఎన్' కన్వెన్షన్ గురించి ప్రస్తావించారు.టీడీపీ ఎమ్మెల్యేగా ఉండగానే చెరువు మధ్యలో గోడ కట్టి మరీ ఈ కన్వెన్షన్ నిర్మించిన విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించారు రేవంత్. అది అక్రమ కట్టడమని క్లియర్‌గా తెలుస్తున్నా ఎందుకు కూల్చివేయట్లేదని ప్రశ్నించారు. కొన్నేళ్ల కిందట కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా మరోసారి మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వస్తే ఎన్ కన్వెన్షన్‌ను కూల్చి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పుడు ఆ మాటకు కట్టుబడి దీన్ని కూల్చివేయడంతో సోషల్ మీడియాలో సానుకూల స్పందన వస్తోంది.

## మహా లక్ష్మి పథకం తో

## అదృష్ట లక్ష్మి వచ్చింది..

ప్రజా గొంతుక డెస్క్




ఆర్టీసీ కళా భవన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాల ప్రదానోత్సవం..ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ర్, పాల్గొన్న ఆర్టీసి ఎండీ సజ్జనార్,ఇతర ఆర్టీసి ఉన్నతాధికారులు ..ఇటీవల మరణించిన ఆర్టీసి డ్రైవర్ మెరుగు సంపత్ కుటుంబానికి కోటి రూపాయలు ప్రమాద భీమ చెక్కును అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారాలను ప్రధానం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఆర్టీసిలో ప్రగతి చక్రం అవార్డ్స్ పొందుతున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు..ఒక మాతృమూర్తి జన్మనిచ్చిన సమయంలో వచ్చే పురిటి నొప్పుల మాదిరి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పాలన వచ్చిన తరువాత ఆర్టీసి పరిస్థితి అలాంటిది..ఆర్టీసి లో గత 10 సంవత్సరాలు ఒక్క బస్సు కొనలేక ఉద్యోగాలు నియామకాలు లేక..15 సంవత్సరాలు దాటిన బస్సులు స్క్రాప్ కి పోతున్న సమయంలో వయస్సు దాటిన వాళ్ళు రిటైర్మెంట్ కి పోతుంటే పని భారం పెరిగి అనేక రకాలు గా సమస్యలు ఎదుర్కుంటున్న సమయంలోఎండీ వచ్చారు ఆయన కొంత సంస్కరణలు తెచ్చారు..డిసెంబర్ 9 న మహా లక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకి అదృష్ట లక్ష్మి వచ్చింది..కొత్త బస్సులు కొంటున్నం ,3035 ఉద్యోగాలు నియామకాలు చేపడుతున్నాం..రాబోయే 5 సంవత్సరాల కాలం ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని మరిన్ని కొత్త బస్సులు, రెండోసారి ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.. క్షేత్రస్థాయిలో విజయవంతం కావడానికి కృషి చేసిన మీకు ప్రభుత్వం పక్షాన ధన్యవాదాలు చెబుతున్న..ఆర్టీసి మంత్రిగా మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు..259 వ రోజు ,81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు..2750 కోట్ల విలువ గల ప్రయాణాన్ని తెలంగాణ అక్క చెల్లెలు కు అందించాం..వ్యక్తిగతంగా డ్రైవర్ , కండక్టర్ ,అధికారిగా,ఒక మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశం..ఇంటర్నల్ ట్రాన్స్పరెన్సీ మరింత అభివృద్ధి చేసుకోవాలి..అత్యున్నత పని చేసిన వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసుకుంటున్నాం..

# వైద్య విద్యార్థులకు రక్షణ ఏది?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- మొన్న నిర్భయ, నిన్న దిశ, నేడు కోల్‌కతా ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం... ఇలా దేశంలో ప్రతి 16 నిమిషాలకు ఒక మహిళపై లైంగిక దాడి జరుగుతుంది. దేశంలో మహిళల భద్రత, సంక్షేమం కరువైంది.ఆడపిల్లలపై అమానుష అత్యాచార ఘటనలు నిత్యకృత్యమైనా యి. ఆగస్టు 9వ తేదీ రాత్రి కోల్‌కతా లోని ఆర్‌జీ కర్ బోధన ఆస్పత్రిలో 31 సంవత్సరాల పీజీ డాక్టర్‌పై దారుణంగా లైంగిక దాడి చేసి క్రూరంగా హత్య చేశారు. దీంతో మరోసారి దేశమంతా నిరసన జ్వాలలు చెలరేగాయి.సాధారణంగా రాత్రిపూట అమ్మాయిలు తిరగడం వలన, రెచ్చగొట్టే దుస్తులు ధరించడం వల్ల అత్యాచారాలు జరుగుతున్నాయని అమ్మాయిలను తప్పు పట్టే ఘటనలు లేకపోలేదు. కానీ ఈ పీజీ డాక్టర్ నైట్ డ్యూటీలో ఉండగా జనాలతో కిటకిటలాడే ఆసు పత్రిలో, సెమినార్ రూంలో విశ్రాంతి తీసుకుంటుండగా, రాత్రి 2 గంటల తర్వాత కాళ్లు చేతులు విరిచి, గోళ్లతో రక్కి, మెడ ఎముక విరిచి, తల నుండి పాదాల వరకు రకరకాలుగా గాయపరిచి దారుణాతి దారుణంగా చంపేశారంటే దేశంలో మహిళల భద్రత ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. పట్టపగలు నడిచే పరిస్థితి లేదు!మహిళలు, అర్ధరాత్రి కాదు కదా., పట్ట పగలు నడిచే పరిస్థితులు కూడా కష్టమే. నడిచే వాహనాలలో, గాలిలో ఎగిరే విమానాలలో, పనిచేసే చోట, ఇంటా బయటా అన్నిచోట్ల లైంగిక వేధింపులు విపరీతమవుతున్నాయి. మహిళల రక్షణ భద్రత సంక్షేమం కోసం అనేక చట్టాలు తయారు చేయడం జరిగింది. కానీ వాటి అమలులో చిత్తశుద్ధి లోపించడం, అందులో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని శిక్షల నుండి తప్పించుకోవడం, మితిమీరిన రాజకీయ జోక్యంతో బయటపడడం జరుగుతోంది. పాలక ప్రజాప్రతినిధులు సైతం ఈ దారుణాలకు పాల్పడుతుండడం బాధాకరం. గుజరాత్‌లో జరిగిన బిల్కిసో భాను ఉదంతం, భారత రెజ్లర్లపై పాలక పార్టీ ప్రజా ప్రతినిధి లైంగిక దాడులకు పాల్పడినట్లు నెలల తరబడి ఆ క్రీడాకారులు రోడ్లపైకి వచ్చి ఉద్యమించడం లాంటి ఘటనలు కోకొల్లలు. దాగిన చీకటి కోణం ఏది?మహిళా వైద్యురాలిపై అమానుష హత్యాకాండ జరగడం ఒకటైతే. ఈ ఘోర కృత్యాన్ని దాచిపెట్టే ప్రయత్నాలు జరగడం, తండ్రి లాంటి వాడిని అని చిలక పలుకులు పలుకుతున్న మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఆమె ఆత్మహత్య చేసుకున్నదని, ఆమె సెమినార్ రూంకు ఎందుకు వెళ్లవలసి వచ్చిందని మాట్లాడటం.. నేరస్తులకు సహకరించే ప్రయత్నం లాగా కనిపిస్తుంది. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగడంతో, ఆ ప్రిన్సిపాల్‌ను రాజీనామా చేయించి, మరింత మంచి హోదాలో నియమించారంటే అతగాడికున్న రాజకీయ మద్దతును అర్థం చేసుకోవచ్చు. బాధిత తల్లిదండ్రులకు కొన్ని గంటల పాటు తమ కుమార్తె శవాన్ని చూడనీయకుండా, ఎటువంటి నిరసన కార్యక్రమాలను తెలియజేయకుండా ఉండడానికి డబ్బులు ఎరవేస్తూ పోలీసులు ప్రతిపాదనలు చేశారని వార్తలు. అంటే ఈ సంఘటన వెనుక ఏదో పెద్ద చీకటి కోణం దాగి ఉన్నట్లుగా తెలుస్తుంది. అయితే కేసు విచారణను హైకోర్టు సీబీఐకి అప్పగించడం కోసమెరుపు. వారాంతపు సెలవులూ లేని వెట్టి చాకిరీ! ఒక డాక్టర్ తయారు కావడం అంతా ఆషామాషీ కాదు. ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి ఎంట్రెన్స్‌లలో విజయం సాధించి సీట్ సంపాదించి కఠినమైన విషయాల పట్ల అవగాహన పెంచుకుని పగలనకా రాత్రనకా రేయింబవళ్లు విధులు సేవలు అందించేవారు డాక్టర్లు. నైట్ డ్యూటీ అంటే సాధారణంగా రాత్రిపూట మాత్రమే అనుకుంటాం, కానీ వైద్య విద్యార్థులకు అది 36 గంటల డ్యూటీ. ఆ డ్యూటీలో కనీసం వారికి తినడానికి తీరిక కూడా ఉండదంటే అతిశయోక్తి కాదు. అలాంటి డ్యూటీలు వారానికి కనీసం మూడు చేయాల్సిందే. వాళ్లకు పండుగలు, ఫంక్షన్లు విందులు, వినోదాలు అచ్చట ముచ్చట ఏమీ ఉండవు. వారానికి కనీసం ఒక వారాంతపు సెలవు కూడా ఉండదు. ఇది కోర్సు చదువుతున్న వైద్య విద్యార్థుల ప్రస్తుత పరిస్థితి. ఇలాంటి తరుణంలో వారిపై ఒత్తిడి ఎలా ఉంటుంది? వారి మానసిక పరిస్థితి ఏమిటి? అనేది అర్థం చేసుకోవాలి. విపరీతమైన ఒత్తిడితో..విధులు నిర్వర్తించే క్రమంలో పేషంట్లతో పాట్లు, ఒకవేళ పేషంట్ సీరియస్ కండిషన్లో ఉంటే వారి బంధువులైన అటెండర్‌లతో తంటాలు, తగువులు, తన్నులు పడాల్సిందే.. ఇలాంటి బాధలు అనుభవిస్తున్న జూనియర్ డాక్టర్లకు రక్షణ, సంక్షేమం కోసం కళాశాల అధిపతులు, యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వారు సేద తీరుదామంటే తగిన విశ్రాంతి గదులు, టాయిలెట్ సౌకర్యాలు, టీ, టిఫిన్, భోజన వసతు లు ఏవి కూడా సరిగా ఉండవు. శుచి, శుభ్రత, ఆరోగ్యంగా ఉండడానికి సలహాలు ఇచ్చే డాక్టర్లకు అవి కరువు అవడం ఆశ్చర్యకరమైన విషయం. చాలామంది ఇవి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతుండడం డిప్రెషన్‌లోకి వెళ్లడం లాంటి మానసిక సమస్యలతో డాక్టర్లు సతమతం అవుతున్నారు. ఇలా వైద్య విద్యార్థులు విపరీతమైన ఒత్తిడితో మానసిక సమస్యల బారిన పడుతున్నారని సాక్షాత్తు జాతీయ మెడికల్ కమిషన్ నివేదిక తెలుపుతుంది. ప్రతి నలుగురు ఎంబీబీఎస్ విద్యార్థులల్లో ఒకరు మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రతి ముగ్గురి పీజీ విద్యార్థుల్లో ఒకరిలో ఆత్మ హత్య ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపింది. కీచకులను తక్షణం శిక్షించాల్సిందే!ఈ విధంగా వారు మానసికంగా ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో రెసిడెంట్ డాక్టర్లు వారానికి 74 గంటలకంటే ఎక్కువ పనిచేయవద్దని, వారానికి ఒకరోజు కచ్చితంగా సెలవు తీసుకోవాలని, వైద్య విద్యార్థులు సెలవు అడిగినప్పుడు తిరస్కరించకుండా మంజూరు చేయాలని జాతీయ మెడికల్ కమిషన్ పలు సూచనలు చేసింది. వీటిని చిత్తశుద్ధితో అమలుపరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులపై వైద్య సిబ్బందిపై హింసకు వ్యతిరేకంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలని పలువురు డాక్టర్లు డాక్టర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు, ఆ చట్టాన్ని తీసుకువచ్చి మెడికల్ కాలేజీలలో మహిళా డాక్టర్లు సిబ్బందికి భద్రత కల్పించాలి. అత్యాచారాలకు పాల్పడుతున్న నయా కీచకులను, మానవ మృగాలను తక్షణమే శిక్షించాలి. పని ప్రదేశం అ సురక్షితమైతే.. భారతదేశం ప్రగతి పథంలో పయనించాలంటే స్త్రీల భాగస్వామ్యం అవసరం. అది సాధ్యం కావాలంటే సురక్షితంగా పని ప్రదేశం నుండి ఇంటికి వెళ్లగలరనితెలిపారు. ప్రతి స్త్రీకి భద్రత గౌరవం అవసరం. అదే విధంగా మహిళా వైద్యులకు, సిబ్బందికి రక్షణ కల్పించాలి. ఆస్పత్రుల్లో భద్రత కోసం జూనియర్ డాక్టర్లు చేస్తున్న పోరాటానికి ప్రజలు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, పౌరసమాజం, రాజకీయ పార్టీలు స్పందించాలి, మద్దతు ఇవ్వాలి. ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నప్పుడు మాత్రమే దేశానికి తలంపు తెచ్చే ఇలాంటి అత్యాచారాలకు అడ్డుకట్ట వేయడానికి సాధ్యమవుతుంది. డా.రాజీవ్



## సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

ఆర్టీసీ ప్రహరీ గోడ పక్కన ఉన్న 10 ఫీట్ల రోడ్డు ని 40 ఫీట్ల రోడ్డుగా విస్తరించాలని వినతి ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 19వ వార్డు ప్రజలు హైదరాబాద్ లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందించారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రహరీ పక్కన ఉన్న పది ఫీట్ల రోడ్డును 40 ఫీట్ల రోడ్డుగా విస్తరించించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ రోడ్డును 40 పిట్ల రోడ్డుగా విస్తరించడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీలోని స్థానిక ఊర చెరువుని భవిష్యత్తులో మినీ ట్యాంకుబండ్ గా అభివృద్ధి చేసే అవకాశం ఉన్నందున.ఆర్టీసీ బస్టాండు పక్కనుండి 19వ వార్డుకు మినీ ట్యాంకుబండ్ కి రాకపోకలకు వెసులుబాటుగా ఉంటుందని, అదేవిధంగా ఈ రోడ్డు వెడల్పు ద్వారా ఆర్టీసీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించుకుంటే సంస్థకు కూడా ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయని శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే. విస్తరణ పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## చైతన్య యాత్రను జయప్రదం చేయండి

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

/తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల మండల అధ్యక్షులు గట్టు సుధాకర్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న చలో భువనగిరి చైతన్య యాత్రను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ అధ్యక్షులు గట్టు సుధాకర్ అన్నారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఉద్యమకాలను గుర్తించడానికి ఒక కమిటీని వేయాలని, సంక్షేమ బోర్డే ఏకైక ధ్యేయమని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమకారులు చలో భువనగిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రుణమాఫీ జరిగిన వారే రాస్తారోకో చేయడం

## సిగ్గుచేటు. మాజీ సర్పంచ్

ప్రజా గొంతుక న్యూస్/ మంథని /ఆగస్టు 24



రుణమాఫీ జరిగిన వారే రాస్తారోకో చేయడం సిగ్గుచేటని మాజీ సర్పంచ్ తమిశెట్టి కవిత రమేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రైతుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్నారని ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం దేశంలో ఎక్కడ జరగలేదని రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో రైతులను,ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే అసూయతో రోడ్లెక్కడం సిగ్గుచేటు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని , బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఇవన్నీ చూస్తూ తట్టుకోలేకపోతున్నారని అన్నారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరిది ఆగిపోవడంతో రైతు వేదికల్లో అధికారులు వాటిని సరి చేసే క్రమంలో నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. రైతు భరోసా క్రింద రైతులకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు కూడా ఇస్తానని సీఎం ప్రకటించారని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు రుణమాఫీ జరిగిన వారు తిరిగి ప్రభుత్వానికి ఇచ్చి అప్పుడు రోడ్డు ఎక్కాలని సూచించారు.ఖ

## గుంట పడి నెల రోజులైనా పట్టించుకోని అధికారులు

వలిగొండ ఆగస్టు 24 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని. అరూర్.నుండి గురునాథపల్లి పోయే మెయిన్ రోడ్డు కల్వర్టు మీద పెద్ద గొయ్యి పడి నెల రోజులు దాటినప్పటికీ నేటి వరకు అధికారులు స్పందించకపోవడం మరమ్మతులు చేపట్టకపోవడం ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రమాదాలు జరిగి ప్రజలకు ఏమైనా ఇబ్బంది జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ఆ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జక్కస్వామి ఆరోపించారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు

## కాకతీయ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

హిందూ సంప్రదాయంలో కృష్ణుని ప్రత్యేకతే వేరు. కృష్ణుడు అంటేనే తల్లులకు, పిల్లలకు బాలకృష్ణునిగా.. ఇలా ప్రతి ఒక్కరి మదిలో ఏదో ఒక రూపాన కొలువై ఉంటారు. అందుకే కృష్ణుని జన్మదినం అంటే ఎంతో ఘనంగా నిర్వహించుకుంటాం. అలాంటి వేడుకలు జమ్మికుంట పట్టణంలోని కాకతీయ ఈ టెక్నో స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి సంబరాలు అంబరాన్ని అంటాయి. బాల బాలికల వేషధారణ అందర్నీ ఆకర్షించింది. బాలురందరూ శ్రీకృష్ణుని వేషధారణలో బాలికలు గోపికల వేషధారణలో డ్యాన్సులతో అందరినీ అబ్బురపరిచారు. పిల్లలు ఆనందోత్సాహాల నడుమ వుట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

## ఘనంగా పబ్బ ఆరాధ్య జన్మదిన వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24 :

మెదక్ జిల్లా. శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా కుమార్తె ఆరాధ్య జన్మదినం సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో పీఎంజీ యువసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు కుర్చీలు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజపేట పద్మా వెంకటేష్, బాసంపల్లి రామాగౌడ్,దడవాయి అశోక్, వర్రె శీను, పత్రల త్రినేష్, ముద్దగల రాజు,పంబాల సంతోష్,మీయ్యడి సింహం,కోవూరి వెంకటేష్,సుదర్శన్, నర్సింలు, షేక్అలీ,నాగేష్, సత్యనారాయణ,హరీష్, నవీన్,అజయ్, శ్యామ్, సందీప్ పీఎంజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పని నిర్వీర్యం చేసేందుకు కుట్ర
# పన్నుతున్న మోడీ ప్రభుత్వం




బొలుగురి నరసింహ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిలి

ప్రజా గొంతుక/మర్రిగూడ: వ్యవసాయ కార్మిక సంఘం మర్రిగూడ మండల నిర్మాణ సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుగురి నరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రవేశపెటిబడ్జెట్లో ఉపాధి హామీ పనికి 70 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 2.70.000 కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పని దినాలు పెంచి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 700 రూపాయలు రోజువారి కులివ్వలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలలో కూడా ఉపాధి హామీ పనిని ప్రవేశపెట్టాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని అమల చేయాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, వృద్ధాప్య పెన్షన్, వితంతు పెన్షన్, వికలాంగుల పెన్షన్, ఒంటరి మహిళల పెన్షన్ ఇవ్వాలని, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కొరకు ఆరు లక్షల ఇవ్వాలని ఇంటి స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి పథకం ఇల్లు ఇచ్చి ఆరు లక్షల ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలకృష్ణ, మాజీ జెడ్పిటిసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు గోల్కొండ లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నియోజక వర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ జానీమియా, సిహెచ్ ఊశయ్య, సిపిఐ మండల కార్యదర్శి బిక్షం రెడ్డి, ఏ ఐ వై ఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మర్రిగూడ మండల నాయకులు జక్కలి అంజయ్య, అబ్బానగోని యాదయ్య, అల్వాల నర్సింహా, వడ్డెమాను వెంకటయ్య, కే.జంగయ్య, లపంగి రవి,మేథారి లింగయ్య, జిల్లా వెంకటయ్య, మాదగోని నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్టు 24
ఎర్రవెల్లి ముత్యంరావు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి



మంథనిలో సీఐటీయూ మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న కార్మికుల బకాయి వేతనాలు ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులకు ఒకటవ తారీఖున జీతాలు ఇస్తున్నామని ప్రకటించినప్పటికీ కూడా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు మాసాలుగా వేతనాలు రావడం లేదని మంథని లోనీ సివిల్ హాస్పిటల్ మరియు మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న సానిటరీ సిబ్బందికి ఏడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు మూడు మాసాలుగా వేతనాలు అందడం లేదని విమర్శించారు. ఎన్నికల ముందు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా కార్మికులకు పెండింగ్ విత్తనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించార. ఈ కార్యక్రమంలో నాయకులు బావు రవి, చిప్పకుర్తి చందు, ఎడ్లపల్లి రాజయ్య, శ్రావణ్, రాజయ్య, శంకర్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 24 ప్రజా గొంతుక ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ లు అన్నారు శనివారం సమరభేరి సైకిల్ యాత్ర నిర్వహణలో భాగంగా మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల బాలికల సంక్షేమ వసతి గృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలన్నారు అదేవిధంగా మోడల్ స్కూల్ నుండి మండల కేంద్రం వరకు సిసి రోడ్ వేయాలని డిమాండ్ చేశారు బీబీనగర్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలను వలిగొండ తరలించి.సొంత భవన నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ ఉపాధ్యక్షులు వేముల నాగరాజు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవీడే .సురేష్ ఈర్ల రాహుల్ తీగల శ్రీనివాస్ సైకిల్ యాత్ర బృందం సభ్యులు మరియు మండల నాయకులు బుగ్గ ఉదయ్ కిరణ్ మైసొల్ల నరేందర్ ఎండి పర్దిన్ అజిత్ మనోజ్ సాయి బంటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు



# కొండల్ రెడ్డి ని సన్మానించిన నవీన్ గుప్త.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24 :

మెదక్ జిల్లా.స్వర్గీయ చిలుముల కిషన్ రెడ్డి 6 వ వర్ధంతి సందర్భంగా కౌడిపల్లికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. ఈ కార్యక్రమములో శివంపేట మండల పాక్స్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి , కరుణాకర్ రెడ్డి , బండారి గంగాధర్ , సురేందర్, వారాల గణేష్ , దావూద్ , నాగరాజు , హన్మంత్ రెడ్డి , వర్రే మల్లేష్ , ప్రభులింగం గౌడ్ , ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంజలి స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : జిల్లా కేంద్రంలో అంజలి స్కూల్ లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలతో అలరించారు. చేతిలో వేణువుని పట్టుకొని నృత్యాలు చేశారు.అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించి ఆడిపాడారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ వెంపటి అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంప్రదాయాలను పాటించాలన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కలిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు సుభాష్, గందూరి ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో కార్టన్ అండ్ సెర్చ్

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్ట్ 24



మంథని మండలంలోని ఏగ్లాస్పూర్ గ్రామంలో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజు మరియు మంథని ఎస్సై డి.రమేష్ రామగిరి ఎస్సై చంద్ర కుమార్ లా ఆధ్వర్యంలో మంథని సర్కిల్లోని పోలీస్ సిబ్బందితో కార్టన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది .గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామంలోని స్థితిగతులను అడిగి తెలుసుకోవడం జరిగింది అంతేకాకుండా సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపైన చాలాన్లు వేయడం జరిగింది. గ్రామంలోని యువత గంజాయి మరియు మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించి చెప్పడం జరిగింది . గంజాయి మరియు మత్తు పదార్థాలు ఎవరైనా సేవించిన విక్రయించిన వారి వివరాలను పోలీసు వారికి చేరవేయాలని చెప్పడం జరిగింది. గ్రామంలోని యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి గొడవలలో తలదూర్చకూడదని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వివిధ గవర్నమెంట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చినందున చదువుకున్న యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించడం జరిగింది.మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపైన కూడా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని చెప్పడం జరిగింది.అంతేకాకుండా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. మీకు తెలియని ఏదైనా ఫోన్ నెంబర్ నుండి కాల్స్ కానీ మెసేజ్ కానీ వచ్చి మిమ్మల్ని ఏవైనా ప్రలోభాలకు గురి చేసిన వెంటనే మీరు 1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని సూచించడం జరిగింది.సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఎవరైనా అనుచిత పోస్టులు పెట్టిన అట్టి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని చెప్పడం జరిగింది. గ్రామంలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడిన అట్టి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని చెప్పడం జరిగింది. మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించడం జరిగింది మీకు ఎటువంటి సమాచారం తెలిసిన తక్షణమే 100 నెంబర్ కు కాల్ చేసి పోలీస్ వారి సహాయం తీసుకోవాలని సూచించడం జరిగింది.

# శ్రావణ శనివారం సందర్భంగా చాకరి మెట్లలో ప్రత్యేక పూజలు.



అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొడకంచి బ్రదర్స్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24 :

మెదక్ జిల్లాలోని శివంపేట మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కల గ్రామ సమీపంలోని గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం శనివారం సందర్భంగా ప్రధాన పూజారి ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో అర్చకులు సత్యనారాయణ వ్రతాలు, హెూమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమాన్ని స్వర్గీయ కీర్తిశేషులు కొడకాంచి సత్య గౌడ్, జ్ఞాపకార్థం వారి కుమారులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, నరసింహ గౌడ్ నిర్వహించారు

# భద్రాద్రి రామున్ని దర్శించుకున్న అటవీ, ట్రైకార్ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వా రిని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య , ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ దర్శించుకున్నారు.ఆలయ అధికారులు, అర్చకులు వీరికి సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు.గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం శ్రీ లక్ష్మీ తయారు అమ్మవారిని, అభయాజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ అధికారి రమాదేవి ఈ సందర్భంగా వీరిని ఆలయ మర్యాదలతో గౌరవించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత కోనో కార్పస్ చెట్లు తొలగించడం అభినందనీయం





కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ధి దేవా

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం : ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నిషేధిత కోనో కార్పస్ చెట్ల ను ఈ నెలాఖరులోగా తొలగించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన ఎంపీడీవోలను, మున్సిపల్ అధికారులను ఆదేశించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ధి దేవా అన్నారు. కోనో కార్పస్ మొక్కలను పలు దేశాలలో నిషేధించడం జరిగిందన్నారు. ఆ మొక్కల వలన ప్రజలకు కలిగే హానిని పర్యావరణ వేత్తలు సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. గత వారం రోజుల క్రితం కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని మండల తహసీల్దార్, ఎంపిఓ కు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక మొదలు పర్ణశాల వరకు ప్రధాన రహదారి వెంట హరితహారం లో వేసిన మొక్కలను సైతం ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో తొలగించడం జరుగుతుందని అన్నారు. కోనో కార్పస్ చెట్లను తొలగించి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు మండల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను ఆమోదించే వరకు పోరాటం ఆగదు

సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య



ప్రజా గొంతుక/మర్రిగూడ: నల్లగొండ జిల్లాలో నిత్యం కరువు కాటకాలకు గురవుతూ ఫ్లోరైడ్ ప్రాంతాలైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు మా పోరాటం చేస్తాం అని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.మండల కేంద్రంలో డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను ఆమోదించాలని 4వ రోజు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ,2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, చింతపల్లి, లక్ష్మణాపురం, శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. మునుగోడు,దేవరకొండ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు,అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలని, పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు తరహా మా ప్రాంతాల కూడా అన్ని అనుమతులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.మాప్రాంతాలకుసాగునీరు- త్రాగునీరు అందించే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మైల సత్తయ్య, కొట్టం యాదయ్య, నీలకంఠం యాదయ్య, లక్ష్మమ్మ, వెంకటమ్మ, గిరి, విష్ణు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎం సహాయనిది ఒక వరం లాంటిది.



2లక్షల 50 వేల ఎల్ఓసిని బాధిత కుటుంబానికి అందజేసిన రాజిరెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24:

మెదక్ జిల్లా.నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో శివంపేట మండలం, మల్లుపల్లి తండాకు చెందిన కేతవత్ సునీత అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో నిమ్స్ ఆసుపత్రిలో పై చికిత్స కోసం రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్. ఓ.సీ నీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.ఈ కార్యక్రములో పాల్గొన్న శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి, జిల్లా నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి,బండారి గంగాధర్,మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త , ఎక్స్ జడ్పీటీసీ కమల పూల్ సింగ్,వారాల గణేష్, దావూద్, ప్రభు లింగం,ఇసారపు రాజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

మాజీ జెడ్పిటిసి తెల్లం సీతమ్మ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని తాజా మాజీ జడ్పిటిసి తెల్లం సీతమ్మ అన్నారు. శనివారం లక్ష్మీనగరం గ్రామంలో మట్టా శివాజీ అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ పోతూ ఉంటే ప్రతిపక్షాలకు మింగుడు పడక ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ కు రేపు భవిష్యత్తు ఉండదనే ఉద్దేశంతో ప్రభుత్వం మీద దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలలో ఏ ప్రభుత్వ పథకం కూడా సరిగ్గా ప్రజల్లోకి వెళ్లలేదని నేడు అన్ని ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్తుంటే వారు అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. కాబట్టి ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి పథకాన్ని క్షేత్రస్థాయిలో గ్రామలో కీ తీసుకువెళ్లాలని వారు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవశం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి లంక శ్రీనివాసరావు (అబ్బులు ) మాట్లాడుతూ దేశములో ఏ రాష్ట్రంఅమలు చేయలేని రుణమాఫీని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది అని అన్నారు ఇలా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న ప్రభుత్వం ఎదిఅయినా ఉంది అంటేరేవంత్ రెడ్డి గారి నాయకత్వలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని వారు అన్నారు ఎవరికైనా రుణమాఫీ జరగనివారికి కూడా క్షేత్రస్థాయిలో పరిసీలన చేసి రాణివారికి కూడా రుణమాఫీ జరిగే విధంగా చర్యలు తీసుకుంటుందని ఎవరు కూడా అధైర్య పడగొద్దని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి మండల రైతాంగానికి మేము అండగా ఉంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కుంజాశ్రీనివాసరావు, తోట మల్ల సుధాకర్, పూజారి సూర్యచంద్రరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోడి చంటిబాబు, మాజీ సర్పంచులు శివరామకృష్ణ, చిన్నారావు, మడకం నాగేంద్ర, తెల్లం రామకృష్ణ, మడకం చందు, మాజీ ఎంపీటీసీలు తెల్లం భీమరాజు, చోడే తిరుపతిరావు, తెల్లం హరి, కెల్లా శేఖర్, గడ్డం బాలాజీ, భద్రాచలం సేవాదళ్ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, మట్టా నరసింహారావు, మద్దుకూరి వెంకట్రావు, అయ్యప రెడ్డి శ్రీధర్, బత్తుల శోభన్, ఆకారపు శ్రీనివాసచారి, తోటా రమేష్, కొమ్ము రంజిత్ కుమార్, మద్ది రాము, పాయం వెంకటేష్, మట్టా శేఖర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక



జిఎన్ఆర్ పాఠశాల అధినేత వై.హలరాజు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో జిఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ స్కూల్లో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోపిక, శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు అలరించారు.చిన్నారులు ఉట్టి కొట్టే దృశ్యం చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిఎన్ఆర్ పాఠశాల అధినేత వై.హలరాజు మాట్లాడుతూ విద్యార్థులకు పండుగల విశిష్టత, సంస్కృతి సంప్రదాయాలను నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి పండుగ వెనుక ఒక చరిత్రత్మకమైన అంశం ఉంటుందని దాని విద్యార్థులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల మనోవికాసానికి ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయన్నారు. జిఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు సమక్షంలో బోల్గాట్ పల్లి గ్రామంలోని లెనిన్ ఫౌండేషన్ వృద్ధాశ్రమం లోని వృద్ధులకు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిఎన్ఆర్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్,ఇంచార్జిలు సన మెహ్రా,గౌస్ పాషా,మిన్నిలు,నరేష్,వినోద్ కుమార్, మహేష్,రామకృష్ణ, ఉపాద్యాయ బృందం,విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పిఈటి ఉద్యోగం సాధించిన పల్లె శ్రీవిద్య

అభినందించిన పలువురు ప్రముఖులు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా తేదీ: 25 ఆగస్ట్ 2024



గద్దెరాగడి గ్రామానికి చెందిన కీ"శే.పల్లె ముని రాజు ,పల్లె రాజేశ్వరి ల చిన్న కూతురు పల్లె శ్రీవిద్య చిన్ననాటి నుంచే ఆటల పోటీలలో మేటి గా రాణించేది...2017 గురుకుల పీఈటి పరీక్షలలో ప్రతిభ కనబరిచి గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని గా ఉద్యోగాన్ని సాధించింది.గతంలోనూ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు జామ్,ఆదిలాబాద్,బైంస కళాశాలలో పార్ట్ టైం పిఈటి గా ఉద్యోగం చేస్తూ రాష్ట్ర మరియు జాతీయ పోటీలలో ఎంతో మంది విద్యార్థులను రాణించేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఎన్నో అవార్డ్స్ విద్యార్థులకు వచ్చేలా కృషి చేసింది.. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ,తాను కూడా ఒక గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థి అయి అలాంటి గురుకులం లోనే వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాదించటం చాలా అంనందంగా ఉంది అన్నారు. తన విజయానికి కారణం తన అమ్మ మరియు గురువులే అని చెప్తుంది..ఆడవారు ఏదైనా చేయగలరు అనే తత్వం చిన్ననాటి నుండి అమ్మ మమ్మల్ని పెంచిన విధానమే నాకూ స్ఫూర్తిని ఇచ్చింది అన్నారామె..తనలాగే తన అక్క కూడా పల్లె రజినీ కూడ చదువులో ముందుండి ప్రస్తుతం మంచిర్యాల లోనే న్యాయవాదిని గా సేవలను అందిస్తోంది..ఈ ఉద్యోగం తో మరెంతో మంది క్రీడాకారినులను తయారు చేసే బాధ్యత నాపై ఉందన్నారు..ఉద్యోగం సాధించిన శ్రీవిద్య ను పలువురు ప్రముఖులు,గ్రామస్థులు అభినందించారు.

## ఆడపడుచు వివాహానికి ఆర్థిక సాయం.



అందజేసిన శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి.
ప్రముఖ సంఘ సేవకులు, ఆపద్బాంధవుడు పబ్బ మహేష్ గుప్తా.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24 :

మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని దొంతి గ్రామానికి చెందిన బలగారి యాదమ్మ-నర్సింలు దంపతుల కూతురు వివాహానికి ప్రముఖ సంఘ సేవకుడు జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిన్న పిట్ల సత్యనారాయణ ద్వారా పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుమ్మరి కృష్ణ శ్రీకాంత్ రెడ్డి,బలగారి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసిన ట్రస్ట్ చైర్మన్ డా. రావుల మాధవరెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో ఇటీవల మరణించిన కుంట్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మిర్యాల స్వామి కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయలు, అలాగే చౌటుప్పల్ పట్టణ బీసీ కాలనీ కి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మహేశ్వరం నరేందర్ కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయలు, రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డా. రావుల మాధవరెడ్డి సహకారంతో ట్రస్ట్ కార్యదర్శి ఎం ఏ ఖయ్యూం, ట్రస్టు ఆర్గనైజర్ నల్ల నరసింహ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరుపేద కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంట్లగూడెం గ్రామశాఖ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి గుండు నరసింహ, మండల కాంగ్రెస్ సభ్యులు గుండు వెంకటేశం, గ్రామశాఖ కాంగ్రెస్ కార్యదర్శి భోగ అంజన్ దాసు, సీనియర్ నాయకులు వల్లకాటి అనిల్ కుమార్, ఈపూరి శేఖర్, చౌటుప్పల్ పట్టణ కౌన్సిలర్ బొడుగే అరుణ బాలకృష్ణ, పల్చం సత్యం, శ్రీను, దేప రాజు, ఎండి చాంద్ పాషా, ఖదీర్, గంజి బాలయ్య, పల్చం యాదయ్య, మహేశ్వరం విద్య తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో కాటమయ్య బోనాలు



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం లోని దేవలమ్మనాగవరం గ్రామంలో గౌడకులస్థుల కుల దైవం శ్రీ కంఠ మహేశ్వర స్వామి అనగా కాటమయ్య బోనాలను గౌడ యువజన సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌడ యువజన సంఘ సభ్యులు, గౌడ సోదరీ మణులు, అధ్యక్షులు పందుల యాదగిరిగౌడ్ సురుగు శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ వర్కల మహేందర్ గౌడ్, కోయగూరు వెంకటేష్ గౌడ్, కోయిగూరు బాబు గౌడ్ ఓరుగంటి ధనరాజ్ గౌడ్, సురుగు బిక్షపతి గౌడ్, సురేష్ గౌడ్, పందుల నాగేష్ గౌడ్, కొండ గణేష్ గౌడ్, రమేష్ గౌడ్, మరియు గౌడ పెద్దలు పాల్గొన్నారు

# జిట్టా బాలకృష్ణా రెడ్డిని యశోద హాస్పిటల్‌లో పరామర్శించిన . కే.టీ.ఆర్.



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 24 ప్రజా గొంతుక ప్రతినిధి

అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు.భువనగిరి జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని నడిపించిన.జిట్టా బాలకృష్ణా రెడ్డిని బి. ఆర్. ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ . కే.టీ.ఆర్. పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులతోనూ కేటీఆర్ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్ట. బాలకృష్ణారెడ్డి.కోలుకుంటున్నారని డాక్టర్లుచెప్పినట్లు వారికి సూచించారు

ఆయన వెంటమాజీ ఎమ్మెల్యే. పైళ్ల శేఖర్ రెడ్డి .ఎమ్మెల్యే. కౌశిక్ రెడ్డి. తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ ఖచ్చితంగా అమలవుతుంది.



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 24:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు తెలిపిన ఆరు పథకాలను తూచా తప్పకుండా అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యమని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో లేని విధంగా రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఆరు గ్యారెంటీలలో 4 గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమ ప్రభుత్వం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ఉచిత కరెంట్, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గాని,దళితులకు మూడెకరాల భూమి, ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా హైడ్రా చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.చెరువులు, కుంటలు,ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణకు,కబ్జాకు గురిచేసి,అక్రమ కట్టడాలను నిర్మించిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు, అక్రమ కట్టడాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూల్చి వేస్తుందన్నారు. ప్రతిపక్ష నేతలు రుణమాఫీపై ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ప్రతిపక్ష నేతల మాటలు వినే స్థితిలో లేరని సుదర్శన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,భానురి నారాగౌడ్,ఎక్స్ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేష్, కాముని నాగేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.

# రుణం తీరలే, రైతు బతుకు మారలే...

సిపిఐ నేత కోడేం స్వామి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:




కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీపై సిపిఐ

ఓదెల మండల కార్యదర్శి, పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు కోడెం స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,, రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసానికి పాల్పడుతోందని అన్నారు. "రుణం తీరలే, రైతు బతుకు మారలే.. ! స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ ఎస్ఎల్బీసీ లెక్క రూ. 49,500 కోట్లు. కేబినెట్ భేటీలో చెప్పింది రూ. 31 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించింది. రూ. 26 వేల కోట్లు 3 విడతల వారీగా కలిపి ఇచ్చింది రూ. 17933 కోట్లు. ఒకే విడతలో రెండు లక్షల రైతు రుణమాఫీ జరిగిందన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని మాట తప్పారని విమర్శించారు.తొలుత రూ.40 వేల కోట్లతో మాఫీ అంచనాలు వేసి ఇప్పుడు కేవలం రూ. 27 వేల కోట్లకే పరిమితం చేయడం ఏంటని స్వామి ప్రశ్నించారు. జులై రాగానే లబ్ధిదారుల్లో సగానికిపైగా రైతులకు కోత విధించి మాఫీ అమలు చేశారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేసింది. తొలి విడతలో లక్ష వరకు, రెండో విడతలో లక్షన్నర వరకు, మూడో విడతలో రూ. 2 లక్షల వరకున్న బకాయిలను మాఫీచేసింది. అయితే ఈ కేటగిరీల్లో ఇంకా కొందరు రైతులు మిగిలిపోయారు. రేషన్ కార్డులులేని, సాంకేతిక సమస్యలతో అనర్హుల జాబితాలో చేరిన రైతులకు ఇంకా రుణమాఫీ చేయాల్సి ఉంది. ఈ మూడు కేటగిరీల్లో కలిపి ఇప్పటివరకు 22,22,067 మంది రైతులకు రూ. 17,869.26 కోట్లు మాఫీచేశారు. రెండు లక్షల కంటే ఎక్కువ అప్పు ఉన్న రైతులతోపాటు, మొదటి మూడు స్లాబుల్లో మిగిలిపోయిన రైతులకు నాలుగో విడతలో రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాగా నెల రోజుల క్రితం ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించింది. జూలై 15న మార్గదర్శకాలతో కూడిన జీవోను విడుదల చేసింది. జూలై 18న మొదటి విడత, జూలై 30న రెండో విడత, ఆగస్టు 15న మూడో విడత రుణమాఫీ చేసిందనీ, కానీ చాలా మంది రైతులకు రుణమాఫీ కావడం లేదన్నారు. ఇక పెద్దపెల్లి జిల్లా విషయానికి వస్తే ప్రతి మండలంలో అనేక గ్రామంలోని రైతులకు రుణమాఫీ కాలేదని రైతులు అధికారుల చుట్టూ, కార్యాలయాల చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని విమర్శించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులను మోసం చేయకుండా తక్షణమే రుణమాఫీ చేయాలని సిపిఐ పక్షాన డిమాండ్ చేస్తున్న లేనియెడల అన్ని మండలాలను కలుపుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలి.

# కొండా చరణ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో కామ్రేడ్ డీవీకే భవన్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండలంలో ప్రాథమిక పాఠశాలలోని ప్రైమరీ అపర ప్రైమరీ పాఠశాలలోని 12 మంది ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని హై స్కూల్స్కు డిప్యూటేషన్ పై వెళ్ళాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందనీ అన్నాను ఇప్పటివరకు ప్రభుత్వ హై స్కూల్స్ సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులని నియమించే దాంట్లో ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు ఇప్పుడు ప్రాథమిక పాఠశాలలో గ్రామస్థాయిలో ఉన్న పాఠశాల ప్రాథమిక విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే ప్రాథమిక విద్య అత్యంత దయనీయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుందని ఉపాధ్యాయులు లేక నాణ్యమైన వస్తువులు లేక సౌకర్యాలు లేక గ్రామస్థాయిలోని పడి కొనాలితోందని ఏడాదికి ఏడాది విద్యార్థుల సంఖ్య గణయనయంగా పడిపోతుందని దీనికి ప్రధాన కారణం ఉపాధ్యాయుల కొరతయనని అన్నారు అట్లాంటి ఈ సందర్భంలో మూలిగే నక్క మీద తాటకాయ పడ్డట్లుగా కలెక్టర్ యొక్క డిప్టేషన్ ఆదేశాలు ఉన్నాయని అన్నారు ప్రాథమిక పాఠశాల లో చదివేటువంటి విద్యార్థుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు ఒకటి లేదా ఇద్దరు ఉపాధ్యాయుల ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 7 నుంచి 8వ తరగతి వరకు 30 లేదా 15 క్లాసులు ఎలా బోధిస్తారని ప్రశ్నించారు సబ్జెక్టు టీచర్ తో పాటు అన్ని సబ్జెక్టులను బోధించేటువంటి ఉపాధ్యాయులని ప్రాథమిక పాఠశాలలో నియమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ బడుల పట్ల ప్రభుత్వాలు కనబరుస్తున్న నిర్లక్ష్యం వైఖరే ప్రధాన కారణం అని అన్నారు.

# డ్రైయిన్ల నిర్మాణ పనులను ప్రాధాన్యత తో పూర్తి చేయాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





రామగుండం కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేసిన డ్రైన్ నిర్మాణ పనులను అత్యంత ప్రాధాన్యంగా భావించి వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం కార్పొరేషన్ పరిధిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి విస్తృతంగా పర్యటించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా రామగుండం కార్పొరేషన్ లో మంజూరు చేసిన డ్రైయిన్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలోని మార్కండేయ కాలనీ, వెజిటేబుల్ మార్కెట్ వద్ద మంజూరు చేసిన డ్రైయిన్ నిర్మాణాలకు సంబంధించి టెండర్ల ప్రక్రియ ముగిసినందున సంబంధిత ఏజెన్సీలు త్వరగా పనులు ప్రారంభించి నిర్దేశించిన గడువు నాలుగు నెలల సమయంలోగా డ్రైయిన్ల నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమంలో గ్రౌండ్ చేసి వాటిని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎస్ఈ శివానంద్, ఈఈ రామణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలపై తల్లిదండ్రుల నిఘా ఉంచాలి

విద్యార్థులు శ్రద్ధతో చదవాలి పేరెంట్స్ మీటింగ్ లో పలు సూచనలు, సలహాలు
యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 24 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలం.ఇంద్రపాలనగరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు పేరెంట్స్ %డ% టీచర్స్ మీటింగ్ స్కూల్ హెడ్మాస్టర్ నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ గొల్లపల్లి నరసింహ మరియు రిటైర్డ్ హై స్కూల్ హెడ్మాస్టర్ బిక్షపతి పాల్గొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి సారయ్య హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పిల్లలు వాళ్ల జీవితంలో ఉన్నత స్థాయిలో ముందుకు వెళ్లాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని తెలిపారు. గురువులు బాధ్యతయుతంగా పిల్లల్ని చదివంచాల్సిన అవసరం ఉందని, పిల్లల అభివృద్ధి సామాజికంగా విద్యాపరంగా ఉన్నతమైనటువంటి స్థానంలో తీర్చిదిద్ది మన గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలను జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని, దీనికి గ్రామ యువకులు విద్యావంతులు ఉద్యోగస్తులు అందరం కలిసి మనబడిని బాగు చేసుకునే బాధ్యత మనదే అని ముందుకు రావాలని ప్రభుత్వ బడి అంటే ప్రజల బడి అని మనబడిని మనమే బాగు చేసుకోవాలని తెలియజేశారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల శ్రద్ధ చూపించి బాధ్యతయుతంగా ఉండాలని తెలియజేశారు. ఈ క్రమంలో పిల్లల తల్లిదండ్రులు కూడా స్కూల్లో ప్రస్తుతం ఉన్నటువంటి చిన్న చిన్న లోటుపాట్ల ఏమైనా గమనించి ఉంటే, వారి దృష్టికి వచ్చిన తెలియజేయాలన్నారు. అన్నింటిని త్వరలోనే పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా గ్రామానికి చెందిన కొంత మంది యువకులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తామని తెలిపారు.

# ఘనంగా శాస్త్ర స్మైల్ స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శాస్త్ర స్మైల్ స్కూల్లో హిందూ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రీకృష్ణుడి పాటలకు నృత్యాలు వేస్తూ విద్యార్థులు, విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టికొట్టే కార్యక్రమం అలరించాయి. ఈ కార్యక్రమంలో శాస్త్ర స్మైల్ స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్లు కరుణారావు, పుష్పలత, టీచర్స్ పాల్గొన్నారు

# ఐరీస్ ఒలింపియాడ్ స్కూల్లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐరీస్ ఒలింపియాడ్ స్కూల్లో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రీకృష్ణుడి పాటలకు నృత్యాలు వేస్తూ విద్యార్థులు, విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టికొట్టే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఐరిష్ ఒలింపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్, ప్రిన్సిపాల్ అనసూర్య, టీచర్లు పి, జ్యోతి, నవ్య, భవాని, రాధిక, రమ్య శ్రీ ,ఉషారాణి, ప్రవళిక, అశ్విని, అటెండర్ సట్టు శ్రీనివాస్, సంధ్య, పాల్గొన్నారు



# ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ కు అధిక ప్రాధాన్యత...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రోగులకు అందించే వైద్య సేవల నాణ్యతను పెంపొందించాలి వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



రామగుండం జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ లతో కలిసి పాల్గొన్నారు రామగుండం వైద్య కళాశాల ఏర్పాటు, జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రస్తుత ఆసుపత్రికి ఉన్న అవసరాలు మొదలగు అంశాలను జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందూ సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జనరల్ ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతుల కల్పన, లాజిస్టిక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత మెరుగ్గా అందే దిశగా వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ చాలా వరకు మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పారిశుధ్య కాంట్రాక్టర్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మేర పారిశుధ్య కార్మికులతో ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యంలో గణనీయమైన మార్పు రాని పక్షంలో అవసరమైతే కాంట్రాక్టర్ ను కూడా రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో కిందిస్థాయి సిబ్బంది ప్రవర్తించే తీరును నిరంతరం పర్యవేక్షించాలని, రోగులతో, వారి సహాయకులతో సిబ్బంది ఓపికతో ఉండే విధంగా చూడాలని అన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల పనితీరును ప్రతి వారం రివ్యూ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ లకు ప్రత్యేక విధులను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న 355 పడకల ఆసుపత్రి నిర్మాణ భవనం సకాలంలో పూర్తి చేయాలని, వచ్చే జులై నాటికి ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో రోగులకు అందించే నాణ్యమైన వైద్యంతో పాటు వారితో సిబ్బంది ప్రవర్తన తీరు కూడా ముఖ్యమని అన్నారు. పారిశుధ్య అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, దానికి అనుగుణంగా ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రామగుండం జనరల్ ఆసుపత్రి సందర్శించారు. ఆపరేషన్ థియేటర్ రీన్నోవేషన్ , లేబర్ రూమ్ విస్తరణ, పేమెంట్ రూం ల విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ప్రజాప్రతినిధులు సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అసిస్టెంట్ ఉద్యోగం కొరకు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

పెద్దపెల్లి జిల్లా రామగుండ పట్టణములో గల ప్రభుత్వ వైద్య కళాశాల సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నందు ఖాళీగా ఉన్న రికార్డు అసిస్టెంట్ ఉద్యోగం కొరకు పెద్దపల్లి జిల్లా నివాసులై ఉండి ఏదేని ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ తత్సమాన పరీక్ష పాసై మెడికల్ రికార్డుల నిర్వహణ యందు ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిప్లొమా నందు ఉతీర్ణత పొంది మెడికల్ రికార్డుల నిర్వహణ యందు అనుభవము కలిగియున్న అభ్యర్థులు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ నందు గల జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయ ఆవరణలో గల వారధి సొసైటీ కార్యాలయము నందు తేది:30/08/2024 సాయంత్రం గం:05:00ని:ల లోగా దరఖాస్తులు సమర్పించుకొనుటకై మెంబెర్ సెక్రటరీ వారధి సొసైటీ వారు కోరుచున్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



ఈరోజు మధ్యాహ్నం బొనకల్ మండలం కేంద్రంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ లిమల్లు నందిని విక్రమార్క లి చేతులమీదుగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు అనంతరం లినందిని విక్రమార్క మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పేదలకు వైద్యం నిమిత్తం ఆసుపత్రుల్లో మరియు పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందించడం జరిగిందన్నారు ఈరోజు దివ్యాంగులకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిళ్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో అమ్మ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పగిడిపల్లి కిషోర్, మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, గ్రామ అధ్యక్షుడు మరియు శ్రీనివాసరావు, యువ నాయకులు బిపి నాయక్, మహిళా విభాగం రాయల ప్రభావతి వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024

వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక






తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 లో చేయాల్సిన మార్పు చేర్పుల పై ప్రజలు ఇచ్చే సలహాలు సూచనలు అన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో కొత్త ఆర్. ఒ.ఆర్ బిల్లు - 2024 తెలంగాణ భూ హక్కుల రికార్డు ముసాయిదా చట్టం - 2024 పై సలహాలు సూచనలు చేసేందుకు న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భూహక్కుల రికార్డు ముసాయిదా చట్టం 2024 లో పొందుపరచిన అంశాలు ఎంటి, ధరణి పోర్టల్ లో ఉన్న అంశాలు ఎంటి, 2020 లో తెచ్చిన ధరణి చట్టాన్ని మార్చి కొత్తగా చట్టం చేయాల్సినవవసరం ఏమొచ్చింది అనే అంశాలను నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ భువని సునీల్ కూలంకషంగా విడమరచి వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సునీల్ మాట్లాడుతూ 1936 నుండి ఇప్పటి వరకు (6) భూ చట్టాలను తీసుకురావడం జరిగిందని, 2020 లో తెచ్చిన ధరణి చట్టం ద్వారా చాలా సమస్యలు వచ్చి పడ్డాయని అన్నారు. కొన్ని లక్షల ఎకరాల భూమి పార్ట్ బి లో చేరిపోయిందని, భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారుల వద్ద ఎలాంటి అధికారం లేకుండా పోయిందన్నారు. అన్ని సమస్యలకూ ట్రిబ్యునల్ ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అందుకే ధరణి చట్టంలో మార్పులు చేస్తూ కొత్త చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. 2024 చట్టం ద్వారా వ్యవసాయ భూమితో పాటు వ్యవసాయేతర భూమికి సైతం హక్కుల రికార్డు అందజేసే వీలు కల్పించిందన్నారు. (20) సెక్షన్ లలో రూపొందించిన కొత్త చట్టం పాత చట్టాల్లో ఉన్న మంచి విషయాలను ప్రాతిపదికగా చేసుకొని భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా చట్టం రూపొందించడం జరిగిందన్నారు. సమస్యలు లేకుండా తమ భూమికి సంబంధించిన భూహక్కుల రికార్డు తయారు కావడం, అదేవిధంగా భూహక్కులు మారినప్పుడు సమస్యలు లేకుండా న్యాయబద్ధంగా రికార్డులు మారడం కొత్త చట్టంలో ప్రధాన అంశాలుగా తెలియజేశారు. ధరణి సవరణకు సైతం ఈ చట్టంలో అవకాశం కల్పిస్తుందన్నారు. సెక్షన్ -4 ప్రకారం పార్ట్ బి లో ఉన్న వాటిని సైతం మార్పులు చేసుకోవచ్చని చెప్పారు.ఆధార్ కార్డు మాదిరి ప్రతి భూకమతానికి ముందుగా తాత్కాలిక భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, సమగ్ర సర్వే తర్వాత శాశ్వత భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. మ్యూటేశ్ విషయంలో 18 రకాలుగా భూ బదలాయింపు జరిగేందుకు అవకాశం ఉందని మ్యూటేశన్ సమయంలో రెవెన్యూ అధికారుల ద్వారా విచారణ చేసి గడువులోగా మ్యూటేశన్ చేయడం కొత్త చట్టంలో నిర్దేశించడం జరిగిందన్నారు. భూమి అమ్మకం కొనుగోలు సమయంలో ఏదైనా అన్యాయం జరుగుతుందని సదరు వ్యక్తి భావిస్తే మ్యూటేశన్ కాకుండా ఆపే అధికారం రెవెన్యూ అధికారులకు కల్పించడం జరిగిందన్నారు. సాదా బైనామాలను సైతం క్రమబద్ధీకరించేందుకు కొత్త చట్టంలో అవకాశం కలించడం జరిగిందన్నారు. రికార్డుల సవరణకు, చిన్న చిన్న తప్పులనుసవరించుకునేందుకు కోర్టుకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారులకు అప్పీల్ చేసుకునే సదుపాయం కొత్త చట్టంలో అవకాశం కల్పించిందన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టంలో ఇంకా మెరుగైన విషయాలు చేర్చడానికి, అత్యధిక ప్రజలకు ఉపయోగపడే అంశాల పై సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా సదస్సుకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, రెవెన్యూ, ఉపాధ్యాయ ఉద్యోగులను రిటైర్డు ఉద్యోగులను కోరారు. చాల మంది తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ సూచనలు చేశార ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ ధరణి లో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలకు మేలు కలిగే విధంగా కొత్త భూహక్కుల చట్టం తీసుకురావడం జరుగుతుందన్నారు. సహజ సిద్ధమైన భూమి పై హక్కులను కల్పించేందుకు 1853లో అప్పటి నవాబు సాలర్జన్ సర్వే చేసి భూ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరెస్ట్ చేత సర్వే చేయించి చైనా సిల్క్ బట్ట పై నక్షా ముద్రించడం జరిగిందన్నారు. గ్రామాల్లో భూ రికార్డులను కాపాడటానికి అధికారి ఉండాలని సూచించారు త్వరలో కవులు రైతులకు న్యాయం చేయడానికి కవులు చట్టం రాబోతుందని తెలియజేశారు. భూ రికార్డుల విషయంలో అధికారులు తప్పులు చేయవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కొంత మంది స్వలాభం కోసం ధరణి చట్టాన్ని తీసుకువచ్చారని, ధరణి వల్ల అన్నదమ్ముల మధ్య పంచాయతీలు ఏర్పడ్డాయని అన్నారు. ధరణి వల్ల దాదాపు 20 లక్షల పట్టా భూములు ప్రోహిబిటెడ్ జాబితాలో చేరాయని వాపోయారు. గ్రామాల్లో దేవాలయ భూముల చాలా ఉన్నాయని వాటికి సైతం భూ హక్కులు కల్పించే విధంగా చట్టంలో అవకాశం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి తిరిగి తీసుకోడానికి హైడ్రా కమిటీ జిల్లాలలో సైతం రాబోతుందన్నారు. కొత్త చట్టంలో ఏమైనా మార్పులు చేర్పులకు సలహాలు ఇస్తే ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ధరణిలో చిన్న తప్పు జరిగితే సరి చేసుకోడానికి వీలు లేకుండేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ చట్టం తీసుకువచ్చిన ముందుగా ప్రజాభిప్రాయ సేకరణ చేసి తర్వాత చట్టం రూపొందిస్తుందన్నారు. మొన్న రైతుభరోసా, నేడు భూ హక్కుల చట్టం పై ప్రజల నుండి సలహాలు సూచనలు తీసుకుంటుందన్నారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరూ తమ భూమి సంబంధించిన హక్కులు ఏ విధంగా పొందవచ్చు అనేది తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే రైతులు మోసపోకుండా ఉంటారన్నారు. చట్టాన్ని మంచి కొరకు ఉపయోగించాలి తప్ప చెడు కొరకు ఉపయోగించవద్దని ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా తప్పు చేస్తే శిక్షలు పడే విధంగా చట్టంలో ఉండాలన్నారు. దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ చట్టాలను రూపొందించడంలోప్రజా ప్రభుత్వం ప్రజలను భాగస్వాములను చేస్తుందన్నారు. ధరణి పోర్టల్ ఏజెన్సీల అవగాహన లోపం వల్ల పట్టా భూములు ప్రొహిబిటెడ్ జాబితాలో చేరిందని అన్నారు. దొరల భూమిని కాపాడుకోవడానికి చేసిందే ధరణి చట్టం అని చెప్పారు. ఇలాంటి విచారణ లేకుండా రాత్రికి రాత్రి ప్రభుత్వ భూమి పట్టాభూమిగా ను పట్టా భూమి ప్రభుత్వం మార్చారని విమర్శించారు. ధరణిలో సమస్యలు వస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలనేది లేదని గుర్తు చేశారు. ప్రజల భూ సమస్యలు తొలగించి శాశ్వత పరిష్కారానికి కొత్త భూ హక్కుల చట్టం తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్ పి మహేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మదనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, సి. సెక్షన్ సుపరిన్డెంట్ కిషన్ నాయక్, ప్రజాప్రతినిధులు, బార్ కౌన్సిల్ సభ్యులు, సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి వనపర్తి ద్వారా జారీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి.సి.సి.బి చైర్ పర్సన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ టిపన్ కేటాయించే విధంగా చూడాలని సూచించారు.

## పరిసరాల పరిశుభ్రతపై సభ్యులకు అవగాహన...

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ హెచ్ జి సంఘ సభ్యులకు పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అవగహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి మహిళా ముందడుగు వేసి పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుతూ, వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న చోట ప్రతి శుక్ర, మంగళ వారాలలో డ్రై డే నిర్వహించి, మీ ఇంటితో చుట్టూ పక్కల ఇండ్లలో కూడా డ్రై డే చేయు విధంగా అవగాహన కల్పిచాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వార్డులలో వచ్చే చెత్త బండికి తడి, పొడి చెత్తను వేరు చేసి వాహనాలకు అందించాలన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు బ్యాంకు ద్వారా అందించే రుణాలతో ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగించాలని కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, సిఎల్ఆర్పీ జ్యోతి, ఆర్పీలు ఆర్షియా, షాహీనలతో పటు పలు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థి మణిచరణ్.మృతి

వలిగొండ ఆగస్టు 24 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని అరూరు గ్రామానికి చెందిన పావని కుమారుడు మణి చరణ్(15) శనివారం ఉదయం ఐదు గంటలకు నిద్ర లేచి తల్లిపావనితో అమ్మ నాకు నొప్పి వస్తుంది.అని చెప్పి వాంతులు చేసుకున్నాడు ఇంతలోనే తల్లి పావని అరూరులోని వైద్యశాలలో ప్రథమ చికిత్స చేయించి వలిగొండ మండల కేంద్రంలోని రేణుకాదేవి ప్రైవేట్.హాస్పిటల్ లో చూపించగా అక్కడి డాక్టర్లు వెంటనే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు. తీసుకెళ్లాలని సూచించడంతో. వారు హైదరాబాద్ కు తీసుకు వెళ్తుండగా ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చూపించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు తల్లి పావని శుక్రవారం రాత్రి తమ కుమారుడికి ఏమైనా విషపురుగు లాంటిది ఏమైనా కరిచిన దేమో.అనే అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసినది. మృతుని తల్లి పావని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు.జరుపుతున్నట్లు వలిగొండ ఎస్సై డి. మహేందర్ తెలిపారు

# దేశ ఉజ్జ్వల భవిష్యత్తు కు పునాది ఆడపిల్ల చదువు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



సూర్యాపేట జిల్లా మునగాల కస్తూరి భా గాంధీ పాఠశాల నందు బాల రక్ష భవన్ నుండి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పాఠశాల బాలికలకు విద్యార్థి దశలో ఆలోచన విధానం విద్యార్థి పాత్ర పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా బాలల పరిరక్షణ విభాగ%శీ% నుండి ప్రొటక్షన్ అధికారి షేక్. మీరా మాట్లాడుతూ ఈరోజు సమాజంలో ప్రతి ఒక్కరి విద్యార్థి ఆలోచన విధానం మార్పు రావాలని ప్రతిఒక్కరు భవిష్యత్తుపై లక్ష్యంతో చదువుకోవాలని , ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు కార్యాచరణ చేసుకోవాలని చెప్పినారు. తల్లిదండ్రులు తమ పిల్లల మీద పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని ,భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించేందుకు పిల్లలు ఇష్టం తో కష్టపడి చదువుతూ మంచి పేరు తేవాలని అప్పుడు మాత్రమే తల్లిదండ్రుల పట్ల పిల్లల బాధ్యత పూర్తిస్థాయిలో నిర్వహించినట్టు అవుతుంది పాఠశాల దశలో విద్యార్థి పూర్తిస్థాయిలో అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, సమాజం లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు గురించి ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కె జి. బి. వి ఎస్ ఓ సునీత రాణి మాట్లాడుతూ ఈ పాఠశాల దశలో పిల్లలు తీసుకునే నిర్ణయాలే వారి జీవితానికి పునాదుల్లా ఉంటాయని మంచి స్నేహాలు మాత్రమే చేయాలని చేడు స్నేహాలకు దూరంగా ఉండాలని మరియు పెద్దల మీద గౌరవం ఉండాలని ప్రతి ఒక్కరికి విధేయులుగా ఉండాలన్నారు. బాల రక్ష భవన్ అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా గ్రామస్థాయి నుండి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారే కాబట్టి బాగా చదువులో రాణించి తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకు రావాలని కోరారు. విద్యార్థినులకు సేఫ్ టచ్ - అన్ సేఫ్ టచ్ గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100 గురించి వివరించడ%శీ% జరిగింది.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ సునీత రాణి ఉపాధ్యాయురాలు జ్యోతి,స్వాతి,విజయ నిర్మల,రేణుకా తస్లీమ్ బేగం,రజిత,కవిత మరియు బాల రక్ష భవన్ అధికారులు షేక్.మీరా, వివిశ్రీలక్ష్మి మరియు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శనివారం విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాదుకు చేరుకున్నారు. గత పది రోజుల క్రితం చైనా వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పలు అంశాలపై అధ్యాయనం చేశారు. విదేశీ పర్యటన ముగించుకుని వస్తున్నా ఎమ్మెల్యే వంశీకృష్ణ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం శ్రీనివాస చారి, రఘుపతి రెడ్డి లకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.



## శ్రీ విశ్వభారతీ విద్యానికేతన్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

ఓదెల మండలం లోని జీలకుంట,శ్రీ విశ్వభారతీ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం నందనవనాన్ని తలపిస్తూ అలంకరించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలో నృత్యాలు ప్రదర్శించి, భక్తి గీతాలు ఆలపించారు. వారు మనోహరంగా అలంకరించిన 'ఉయ్యాల'లో శ్రీకృష్ణుడి బొమ్మను ఉంచి, ఉయ్యాల డొక్కా వేయడం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ ప్రిన్సిపాల్ తాటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, పిల్లలకు ఆధ్యాత్మిక విలువలు, సాంప్రదాయాలు బోధించడంలో ఇలాంటి పండుగలు, ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గండి ఆంజనేయ స్వామికి వెండి తొడుగు

గోపాల్ పెట్:- మండలం లోని బుద్దారం గ్రామం పరిధి లో ఉన్న శ్రీ శ్రీ గండి అజనేయ స్వామి వారికి విగ్రహానికి నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన రామకృష్ణ గౌడ్ శనివారం వెండి తొడుగు వితరణ చేశాడు అనంతరం కుటుంబ సభ్యులతో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు జరిపించి సుమారు లక్ష రూపాయల విలువచేసే వెండి తొడుగు ఆలయ సిబ్బందికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# టైం పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

(ప్రజా గొంతుక న్యూస్) (నాగార్జున సాగర్ నియోజక వర్గ ప్రతినిధి) //షేక్ షాకీర్// //హాలియా//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా లోని స్థానిక టైం పాఠశాలలో ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, కృష్ణుడు ,మరియు రాధ, వేషధారణలో అందరినీ అలరించారు.అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.మరియు కార్యక్రమంలో టైం పాఠశాల ప్రిన్సిపల్ కత్తి కోటిరెడ్డి ,డైరెక్టర్లు మంద నరేందర్ రెడ్డి, శ్వేతా మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది..

## కీ.శే.మాసం పెళ్లి గోవిందు వర్ధంతి సందర్భంగా అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్/దేవరుప్పుల:

మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన కీ.శే.మాసం పెళ్లి గోవిందు గారి 13వ వర్ధంతి సందర్భంగా జనగామలోని రాజరాజేశ్వరి సేవా సదన్ వృద్ధాశ్రమంలో వారి కుమారుడు మాసంపల్లి సుమన్ అన్నదాన కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రిని స్మరించుకుంటూ వృద్ధులకు ఒక పూట ఆకలిని తీర్చడం ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు.అవకాశం కల్పించిన ఆశ్రమ నిర్వాహకులకు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కావటి రమేష్ గాజులపాటి వీరోజి,రితీష్ కుమార్, అజయ్,కిరణ్ పాల్గొన్నారు.

## విజయ,శ్వేతా హాస్పిటల్స్,అను శ్రీ ఎడ్యుకేషనల్ అకాడమీ లను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

హుజూర్ నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన విజయ హాస్పిటల్, శ్వేతా హాస్పిటల్ మరియు అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమీ లను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యం,విద్య అందించాలని ప్రజల మన్ననలు పొందినప్పుడే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోగలమని అన్నారు



# భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డులో భూములు,ప్లాట్లు,ఇండ్లు కోల్పోతున్న భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో చౌటుప్పల రెవిన్యూ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజ్ పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల మున్సిపల్ పరిధిలో అదేవిధంగా మండల పరిధిలో భూములు కోల్పోతున్నారని ప్రభుత్వం రింగ్ రోడ్డుకు 40 కిలోమీటర్ల దూరం నుండి త్రిబుల్ ఆర్ రోడ్ అలైన్మెంట్ కావాల్సింది ఉండగా చౌటుప్పల్లో మాత్రం 28 కిలోమీటర్ల లోపలనే అది మున్సిపల్ పరిధిలో త్రిబులార్ రోడ్డు అలైన్మెంట్ చేసినారు దీనివలన భవిష్యత్తులో చౌటుప్పల పట్టణ అభివృద్ధికి అవరోధంగా మారుతుంది అని అన్నారు తక్షణం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి అయినటువంటి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకుని త్రిబుల్ ఆర్ అలాట్మెంట్ ని మార్చాలని భూములను ప్లాట్లను ఇండ్లను కోల్పోతున్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, బదులుగా భూములను కేటాయించాలని భూ నిర్వాహసితులకు ఉపాధి కల్పించాలని కోరారు. తదనంతరం చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్ అధికారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తర్వాత ఇక్కడి నుండి భూమినిర్వాసితులు అందరూ ప్రదర్శనగా వెళ్లి చౌటుప్పల్ బస్టాండ్ ఏరియా రోడ్డు పైన బైఠాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ రైతు సంఘం మండల అధ్యక్షులు కార్యదర్శులు బూరుగు కృష్ణారెడ్డి ఆకుల ధర్మయ్య చీరిక సంజీవరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం మరియు భూ నిర్వాసితులు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ బాతరాజ్ సత్యం గుజ్జుల సురేందర్ రెడ్డి మంచికంటి భాస్కర్ ఉష్కాగుల రమేష్ చందగల మల్లేష్ జాల వెంకటేశం జాల జంగయ్య శ్రీశైలం అంజయ్య యాదయ్య మైసయ్య నరసింహ శ్రీకాంత్ జాల బుచ్చమ్మ పార్వతమ్మ జయమ్మ లక్ష్మమ్మ భార్గవి గుండెబోయిన సత్యనారాయణ గాలయ్య రంగయ్య వేణు తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న వ్యవసాయ అధికారికి సన్మానం




ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట అగ్రికల్చర్ ఆఫీసర్ ఏ ఈ ఓ లక్ష్మణ్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ ఘనంగా సన్మానించాడు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవీందర్, మరియు డైరెక్టర్లు పలువురు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ స్వామి నారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: చివ్వెంల మండలం,ఉండ్రుగొండ దగ్గర గల శ్రీ స్వామి నారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలతో అలరించారు. చేతిలో వేణువుని పట్టుకొని నృత్యాలు చేశారు.అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించి ఆడిపాడారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంప్రదాయాలను పాటించాలన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కలిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హార్దిక్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండండి...ప్రణవ్.

వైరల్,డెంగ్యూ పట్ల అశ్రద్ధ వహించకండి. విష జ్వరాల రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాలు మెరుగుపచాలని ఆదేశాలు.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



కరీంనగర్ జిల్లాలో డెంగ్యూ,విష జ్వరాలు విపరీతంగా పెరుగుతున్నందున హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాలు మెరుగుపరిచి అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు జమ్మికుంట ఆసుపత్రికి 15 లక్షల హుజురాబాద్ ఆసుపత్రికి 15 లక్షలు కలిపి 30 లక్షలు ఇప్పటికే మంజూరు చేశామని,రాబోయే రోజుల్లో మరింత నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు.విష జ్వరాలు అధికంగా వ్యాపిస్తున్నందున ప్రజలందరూ తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశించామని వారు తెలిపారు.

# దశాబ్దం తర్వాత తిరిగి రానున్న బుధవారంపేట రైతుల పట్టాదార్ పాస్ బుక్కులు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఆగస్ట్ 24



వివరాల లోకి వెళితే రామగిరి మండలం బుధవారంపేట గ్రామానికి చెందిన 708.16ఎకరాల రైతుల భూములు 2014 లో సింగరేణి అవార్డు పాసైన తర్వాత భూమిపై హక్కులు కోల్పోయిన భూములకు అతి త్వరలో తిరిగి పట్టాదారు పుస్తకాలు రానున్నాయని బుధవారంపేట మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య తెలిపారు.నిన్న హైదరాబాద్ లో ఐటీ పరిశ్రమ,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దద్దిళ్ల శ్రీదర్ బాబు సూచన మేరకు రాష్ట్ర రెవెన్యూ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ను సచివాలయంలో కలవడం వారు వెంటనే స్పందించి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో ఫోన్లో మాట్లాడారు.వారి సూచన మేరకు ఈ రోజు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ను బుధవారంపేట మాజీ సర్పంచ్ బుద్యార్థి బుచ్చయ్య,మాజీ వార్డ్ మెంబర్ సుమంత్ రెడ్డి , రాజాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు పుల్లెల కొమరయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పుల్లెల సతీష్,రామగిరి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కలవేణ శ్రీకాంత్ తో కలసి గత పదేళ్ల గోసను వివరించగా కలెక్టర్ బుధవారంపేట రైతులకు సంబంధించిన 708.16 ఎకరాలకు ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఊరిలోనే తహశీల్దారు సమక్షంలో గ్రామ సభలో పరిష్కరించి అడ్డంకులు లేకుండా సి సి ఎల్ ఎ హైదరాబాదు నుండి సాంకేతిక అనుమతులతో అతి త్వరలో పట్టాదార్ పాస్ పుస్తాకాలు ఇస్తామనే శుభవార్త తెలిపారు.

# త్రినిటి విద్యాసంస్థలలో కృష్ణాష్టమి వేడుకలు

ప్రసజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



కృష్ణాష్టమి కృష్ణుని పుట్టినరోజు సందర్భంగా త్రినిటీ విద్యాసంస్థల లోని ప్రీ ప్రైమరీ బాలికలు 552 మంది గోపికలుగా బాలురు 6301 మంది కృష్ణుని వేషధారణలో పాల్గొని కొట్టడం పిల్లల గృహవి వాయించి కృష్ణుని యొక్క బాల్య చరిత్రను విద్యార్థిని విద్యార్థులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి ఆటపాటలతో అలరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జీని మంజుల కృష్ణుడు గురువులకు జగత్తుకు మొత్తం గురువని అందుకే కృష్ణం వందే జగద్గురు అంటారు అని గురువు కావాలంటే పరిజ్ఞానం సంస్కారం ఉండాలని జగపతికే గురువైన కృష్ణుని వద్ద నుంచి జ్ఞానాన్ని మనం పొందాలని వారు బోధించిన భగవద్గీత ఉత్తమమైన గ్రంథముగా వెలుగుతుందని దానిలోని అజ్ఞానాన్ని పురస్కారాన్ని విద్యార్థులందరూ పొందాలని కోరుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పూర్తిని పొంది జ్ఞాన విజ్ఞానాలను పొందాలని మనస్సు పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమాన్ని త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిపి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కోరుట్ల పట్టణంలోని శ్రీ నారాయణ స్కూల్ లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ నారాయణ స్కూల్ లో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించామని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి తెలిపారు.పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు చిన్ని కృష్ణులు గోపికల వేషధారణలతో విద్యార్థులు నృత్యాలు చేస్తూ అలరించారు.చిన్ని కృష్ణుని వేషధారణలో ఉన్న విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉట్టి కొట్టడంలో పోటీపడ్డారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జ్యోతిర్మయి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు నేర్పించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి జీనియస్ హై స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణం లోని సాయి జీనియస్ హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి సందర్భంగా చిన్నారులు చిన్ని కృష్ణులు గోపికల వేషధారణలతో అందరిని అలరించారు. కురుక్షేత్రాన్ని నడిపించిన శ్రీకృష్ణుని జన్మదిన సందర్భంగా జరుపుకునే కృష్ణాష్టమి వేడుకలు అందర్నీ ఆకట్టుకున్నాయి. దీనిలో భాగంగా పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు చిన్ని కృష్ణుని ఉట్టి కొట్టే కార్యక్రమం అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చౌకి రమేష్ , ప్రిన్సిపాల్ చౌకి సుధా రాణి , ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

ప్రజా గొంతుక/మోటకొండూరు



నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడం కోసమే కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ స్థాపించాం అని కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఫౌండర్ కంది చంద్రకళ రెడ్డి అన్నారు.ఫౌండేషన్ చైర్మన్ కంది వెంకట్ రాం రెడ్డి పుట్టినరోజు సంధర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించారు.ఈ సంధర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చంద్రకళ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడులకు మునుపటి వైభవం రావడమే మా ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు.నిరుపేద విధ్యార్థులకు మా ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా మా ఫౌండేషన్ ద్వారా ఆర్ధిక సహాయాలు,సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు,బియ్యం పంపిణీ లాంటి స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని వాటితో పాటు ప్రభుత్వ బడుల్లో ఉండే విధ్యార్థులకు కూడా మా సహకారాలు ఉండాలనే లక్ష్యంగా ఇప్పుడు పని చేస్తున్నాం అని అన్నారు. పాఠశాలకు భవిష్యత్ లో ఎలాంటి సహకారం కావాలన్న మేము అందిస్తాం అని తెలిపారు.సమావేశంలో మాట్లాడుతుండగా ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత మాకు విద్యావాలంటరి అవసరం ఉందని చెప్పగానే వెంటనే స్పందించిన చంద్రకళా రెడ్డి విద్య వాలంటరీనీ ఏర్పాటు చేసుకోవాలనీ వారికి కావాల్సిన 6 నెలల వేతనం మేము మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తాం అని స్టేజి మీద నుండి ప్రకటించి హామీ ఇచ్చారు.ప్రధానోపాధ్యాయులు గఫర్ మాట్లాడుతూ దాతల సహకారం మా పాఠశాలకు ఎంతో అవసరం అని అన్నారు.మైక్ సెట్ అందించిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.మా పాఠశాలలో విద్యార్థులు అంత క్రమ శిక్షణతో ఉంటారని అన్నారు .గత ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఈ ఏడాది కూడా తప్పకుండా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తాం అని తెలిపారు.తల్లి తండ్రుల నమ్మకాన్ని ఓమ్ము చెయకుండా మి పిల్లల్ని ఉన్నతమైన స్థాయికి తీసుక్కెలెందుకు మా ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అభినవ కవి.చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాం రెడ్డి రెడ్డి మాట్లాడుతూ కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సేవలను కొనియాడారు.పిల్లలు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని భవిష్యత్ లో మంచి స్థాయిలో ఉండాలని ఆకక్షించారు. ఈ ఏడాది పదవ తరగతి లో 10 జి పి ఎ సాధించిన విద్యార్ధులకు బహుమతులు మా ఫౌండేషన్ ద్వారా అందిస్తాం అని తెలిపారు.పాఠశాలకు కావాలసిన సౌకర్యాల విషయంలో సహకారం అందిస్త అన్నారు. విద్యార్దులకు కొద్ది సేపు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. కవితల రూపంలో అందరినీ ప్రశంసించారు.పుట్టినరోజు సంధర్భంగా వెంకట్ రాం రెడ్డి పై అద్భుతమైన పాట పాడి వినిపించారు.గ్రామ పెద్దలు చాడ శశిధర్ రెడ్డి మట్లాడుతూ కంది చంద్రకళ వెంకట్ రాం రెడ్డి ల పెద్ద కుమారుడు కంది శశిధర్ రెడ్డి అనుకోకుండా ప్రమాదంలో చనిపోవడం చాలా బాధాకరం అని కొడుకు జ్ఞాపకార్ధంగా అయన పెరుమీదే ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేయడం చాల గొప్ప విషయం అని అన్నారు.పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టి కి కూడా తీసుకు వెళ్లనని అన్నారు.త్వరలో ఆయన సహకారముతో పాఠశాలను అభివృద్ధి చేసుకుందాం అని తెలిపారు...అనంతరం ఉపాధ్యాయ బృందం ఫౌండేషన్ ఫౌండర్స్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్ రాం రెడ్డిని ,ముఖ్య అతిథి వాకిటి రాం రెడ్డినీ సన్మానించారు.ఫౌండేషన్ వారు కూడా ఉపాధ్యాబృందాన్ని సన్మానించారు.పిల్లలకు స్వీట్లు చాక్లెట్స్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో

పాఠశాల ప్రధానోపాధ్యాయులు గఫర్,చేయూత ఫౌండేషన్ ఛైర్మన్,కవి నాయకుడు వాకిటి రామ్ రెడ్డి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యారాలు రజిత,చాడ శశిధర్ రెడ్డి ,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శాంతమ్మ,కాటేపల్లి మాజీ సర్పంచ్ ఏనుగు నాగిరెడ్డి, గ్రామస్తులు కంచర్ల బీరప్ప ,నాగయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గఫర్ ఉపాధ్యాయ బృందం నరసింహ రెడ్డి,నాగరాజు, మంజుల,పాండు రంగం,ఉమ రాణి,జైనుల్ల ఉద్దిన్, పుష్పాలత,తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శానబోయిన మహిపాల్ ముదిరాజ్

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**



భారతీయ జనతా యువ మోర్చా ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మహిపాల్ ముదిరాజ్ ను నియమిస్తున్నట్లు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ ఒక ప్రకటన లో తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ శానబోయిన మహిపాల్ ముదిరాజ్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్త.గతంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో పనిచేస్తూ విద్యరంగా సమస్యలపై అనేక ఉద్యమాలు చేశారని అన్నారు.మరియు భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల ఫుల్ టైమర్ గా పార్టీ సంస్థాగత బలోపేతం కోసం పనిచేశారని,బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షునిగా అనేక ఉద్యమాలు నిర్వహించి యువతను సిద్ధాంతపరంగా తీర్చిదిద్దిన నాయకుడు మహిపాల్ అని అన్నారు.రాబోయే రోజులలో పార్టీ బలోపేతంలో కృషి చేస్తారని రాష్ట్ర స్థాయి అనేక ఉద్యమాలలో భాగస్వామ్యంలో అవుతారని నమ్మకంతో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా శానబోయిన మహిపాల్ ముదిరాజును నియమిస్తున్నట్లు తెలిపారు. అనంతరం శానబోయిన మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి యొక్క బాధ్యత ఇచ్చినందుకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు చేవెళ్ల మహేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజులలో పార్టీ కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తానని తెలిపారు.నా యొక్క నియామకానికి సహకరించిన బీజేవైఎం రాష్ట్ర కమిటీకి మరియు బిజెపి జిల్లా కమిటీ కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన మైపాల్ ముదిరాజ్ కి పలువురు అభినందనలు తెలిపారు.

ప్రజా గొంతుక



# టీవీఎస్ ఎక్సెల్ దొంగలించిన వ్యక్తి అరెస్ట్

**ద్విచక్ర వాహనాన్ని దొంగలించిన దొంగ ను పట్టుకున్న పోలీసులు**

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**




బచ్చన్నపేట ఎస్సై సతీష్ కుమార్

ఎక్సెల్ వాహనాన్ని దొంగలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగిందని బచ్చన్నపేట ఎస్సై సతీష్ కుమార్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబచ్చన్నపేట చౌరస్తాలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా అతని దగ్గర ఉన్న బండి టీవీఎస్ ఎక్సెల్ 100 టీఎస్ 27 డి 4542 , నెంబర్ గల బండి ఆపి తనిఖీ చేయగా పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేస్తుండగా, పట్టుకుని విచారించగా, అతని పేరు షేక్ కయ్యూమ్ తండ్రి, అయ్యూమ్ ,అకునూర్ గ్రామం, చేర్యాల మండలం,అని ఈనెల 21వ తేదీన, బచ్చన్నపేటలోని ఎస్వీ గార్డెన్ లో పెళ్లి జరుగుచుండగా వెళ్లి అక్కడ భోజనం చేసి పార్కింగ్ ప్లేస్ లో ఉన్న టీవీఎస్ బండి నీ చూసి దాని తాళం దానికే ఉండేసరికి దానిని దొంగిలించానని, తెలిపినాడు కావున సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపమని బచ్చన్నపేట ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ప్రజా గొంతుక ప్రతినిధిబచ్చన్నపేట మండలం.**




బచ్చన్నపేట మండలం చిన్నరాంచెర్ల మొండికుంట స్టేజ్ వద్దగల బిషప్ తుమ్మ బాల హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ,ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఉట్టి విస్ఫోటన కార్యక్రమాలు, శ్లోక పఠన,మ్యూజికల్ చైర్ నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రెవరెంట్ ఫాదర్ వై,బాల, శ్రీకృష్ణుని జన్మ విశిష్టతను మరియు గీత సారాంశమును విద్యార్థులకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



